విద్యార్థుల నుంచి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: విద్యార్థుల నుంచి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి పడవలసిన నాలుగు విడతల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేవలం ఒక్క విడత మాత్రమే పడింది కానీ కొన్ని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వం రెండు మూడు విడతలు నిధులు వేయనప్పటికీ ముందే విద్యార్థుల నుంచి వసూలు చేశారని అన్నారు. 2023 - 24 విద్యా సంవత్సరం ఫీజు ఒకవేళ విద్యార్థులు కాలేజీకి చెల్లిస్తే కాలేజీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకొని సచివాలయంలో అప్లై చేస్తే తల్లి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని కానీ 2024 - 2025 విద్యా సంవత్సరానికి నాలుగు విడతలు కాలేజీ ఎకౌంట్లో ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పినప్పటికీ, నాలుగు విడతల్లో చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ రెండు విడతలు కాలేజీ అకౌంట్లో ప్రభుత్వం వేసిందని ఇంకో రెండు విడతలు త్వరలో కాలేజీ అకౌంట్లో వేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ కొన్ని డిగ్రీ కళాశాలలో యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి అక్రమంగా 2024 - 2025 ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఫీజు మొత్తం కడితేనే నో డ్యూ సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థుల్ని మభ్యపెట్టే ప్రయత్నంలో ఉన్నారన్నారు. 2024 - 25 ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ ఖాతాలో ప్రభుత్వం వేస్తుందని విద్యార్థులు ఎవరు కట్టవలసినవసరం లేదన్నారు. దీనిని విద్యార్థులు గమనించాలని ఇలా అక్రమంగా వసూలు చేస్తున్న కాలేజీలపై తక్షణమే పర్యవేక్షణ చేసి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కాలేజీల ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వీవోఏ లా నిర్లక్ష్యం... సీసీలకు శాపం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: వెలుగు విభాగంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వివోఏ నిర్లక్ష్యం , ఆ శాఖ సీసీలకు ఉద్యోగ భారంగా మారింది. ఇప్పటికే ప్రభుత్వం మహిళా సంఘాల యొక్క పూర్తి వివరాలు లోకోస్ యాప్ లో పొందుపరచాలని ఎప్పటికప్పుడు సూచిస్తూ నిర్ణీత గడువు ఇచ్చినప్పటికీ ఫలితం లేదు. పొదుపు సంఘాల యొక్క మహిళల పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో మహిళల వద్దకెళ్లి లోకోస్ యాప్ లో ఆయా వివో ఏలు భద్రపరచాలి. ఈ సమయంలో ఆన్లైన్ చేసేటప్పుడు ఆయా మహిళల యొక్క వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు ఓటిపి వస్తుంది. దీని ఆధారంగా వారి యొక్క పూర్తి వివరాలు యాప్ లో పొందుపరిచినట్లు ధృవీకరించాలి. ఇంత ప్రక్రియ ఉన్నప్పటికీ విధి నిర్వహణలో వివో ఏలు నిర్లక్ష్యంగా ఉండడంతో ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు చేసేదిలేక ఏపిఎం బలగ సన్నిబాబు సూచన మేరకు వెనకబడి ఉన్న పంచాయతీలో సీసీలు పర్యటించి ఆయా మహిళా సంఘాల యొక్క వివరాలు లోకోస్ యాప్ లో శుక్రవారం పొందుపరిచారు. ఇందులో భాగంగా ఎం. ఆర్ నగర్ క్లస్టర్ పరిధిలో కొన్ని గ్రామాల్లో ఆన్లైన్ ప్రక్రియ సిసి సతీష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు.

అమ్మవార్ల పండుగలకు అసౌకర్యాలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: పట్టణంలో మూడేళ్ల తర్వాత ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకోనున్న ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ పండుగల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 1, 2, 3 తేదీలలో జరిగే అమ్మవార్ల పండుగలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాగునీరు సరిపడగా సరఫరా చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు.పండుగలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని, సిరిమాను తిరిగే సమయంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు నిర్దేశించారు. అవసరమైన మేరకు సిబ్బందిని అదనంగా నియమించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు,,డి ఈ జె శ్రీనివాసరాజులు, టిపిఓ ప్రమీలారాణి ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

సీతంపేట నుంచి రాష్ట్ర జీపు యాత్ర 31 నుంచి ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఈనెల 31వ తేదీ నుంచి మన్యం జిల్లాలోని సీతంపేట నుంచి జీపు యాత్ర జరగనున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు రామస్వామి తెలిపారు. మండలం లో రావికోన పంచాయతీ పరిధిలో గల రంగాలగూడ గ్రామంలో శుక్రవారం ఎందుకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయింపు ఇవ్వాలి, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏజెన్సీ ప్రాంతాలలో నూరు శాతం ఉద్యోగాలు రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న రాష్ట్ర జీపు యాత్ర సీతంపేటలో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. అరుకు ఎన్నికల ప్రచారంలో ఏజెన్సీ ప్రాంతాలకు జీవో నెంబర్ 3 అమలు చేస్తామని, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్వయంగా చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగింది, కానీ ఈ మెగా డీఎస్సీలో ఏజెన్సీ గిరిజనులకు నిరుద్యోగులకు టీచర్ పోస్టులు దూరం చేసే ప్రయత్నం జరుగుతున్నాయని అటువంటివి జరిగితే ఆదివాసి గిరిజన సంఘంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.మైదాన ప్రాంతాలకు ఏజెన్సీ ప్రాంతాలకు చూసి సాధారణ డీఎస్సీ కాకుండా స్పెషల్ డిఎస్సి ని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కద్రక శంకర్రావు. కుసుమూరు గంగన్న బిడ్డకు జగదీష్ పీడక శ్రీరాములు పాల్గొన్నారు.

బూర్జ స్కూల్ అసిస్టెంట్ రామకృష్ణకు ఎన్ ములగ హెచ్ఎంగా పదోన్నతి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బయలాజికల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, ఇంతవరకు ఎఫ్ఎసి హెచ్ఎంగా పనిచేసిన పెంట రామకృష్ణకు ఎన్ములగ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభించింది. మండలంలోని జగ్గు నాయుడుపేట గ్రామానికి చెందిన పెంట రామకృష్ణ ఎంఎస్సీ బీఈడీ చదివి 2002లో డీఎస్సీలో సైన్స్ లో జిల్లా ఫస్ట్ సాధించారు. జమదాల ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా2002 జనవరిలో ఉద్యోగంలో చేరారు. ఏడేళ్లపాటు ములగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎనిమిదేళ్లపాటు కోటిపాము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎనిమిదేళ్ల పాటు బూర్జలో పనిచేశారు. నేడు శనివారం ఎన్ ములగలో రెగ్యులర్ హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లాస్థాయిలో సైన్స్ కోఆర్డినేటర్ గా, కౌన్సిల్ కోఆర్డినేటర్గా కూడా సేవలందించారు. పదోన్నతి లభించిన రామకృష్ణను పలువురు హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

నలుగురు హెచ్ఎంలు రాక:
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు బదిలీలవలన మండలంలో నిబూర్జ, జగ్గు నాయుడు పేట, నిడగల్లు, మరివ వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రెగ్యుల ర్ హెచ్ఎంలు నియమించ బడ్డారు. ద్వారా కేటాయించారు. నిడగల్లు హెచ్ఎం గా గరుగుబిల్లి పాఠశాల నుండి బదిలీపై ఎస్ ఎల్ పాత్రుడు, జగ్గునాయుడుపేట హెచ్ఎంగా కాగాన వెంకటనాయుడు నర్సిపురం పాఠశాల నుండి బదిలీపై వస్తున్నారు. మరిపివలస హెచ్ఎంగా ఎన్ ములగ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన గెంబలివిజయలక్ష్మి, బూర్జ హెచ్ఎం గా నందబలగ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన బి. సాంబశివరావులు పదోన్నతిపై వస్తున్నారు. సీతానగరం, గాదెల వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా ఇప్పుడున్న ఇల్లా ప్రసన్నలక్ష్మి, మూడడ్ల శంకరరావులు యధావిధి గా కొనసాగుతారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రెగ్యులర్ హెచ్ఎంలు ఉండటంతో మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -జియ్యమ్మ వలస : మండలంలోని పరజపాడు గ్రామానికి చెందిన గోపినాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కుటుంబ సభ్యులు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పరజ పాడు గ్రామంలో చోటుచేసుకుంది. చిన మేరంగి పోలీసులు అందించిన సమాచారం మేరకు పరజపాడు గ్రామానికి చెందిన సంబంగి గోపి నాయుడు (51) గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో భార్య ఉపాధి పనులకు వెళ్లిన అనంతరం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు దీంతోవిషయం తెలుసుకున్న స్థానికులు 108 సహాయంతో చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా అప్పటికే గోపినాయుడు మృతి చెందినట్లు తెలపగా ఈ మేరకు చినమేరంగి ఎస్ఐ పి అనీష్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు మృతి చెందిన గోపి నాయుడుకు భార్య అన్నపూర్ణమ్మ, ఇద్దరు కుమార్తెలు శిరీష సౌజన్య వివాహితులు ఉన్నారు.

తోటపల్లి రిజర్వాయర్ వద్ద భారీఎత్తున యోగాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-గరుగుబిల్లి/పార్వతీపురం : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాల్లో నిర్వహించే యోగా కార్యక్రమం తోటపల్లి రిజర్వాయర్ వద్ద ఐటిడిఏ పార్కు దగ్గర శుక్రవారం చేపట్టారు. జిల్లా యంత్రాంగం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించింది. తోటపల్లి రిజర్వాయర్ పర్యాటక ప్రాంతంగా అలరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రదేశాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆకర్షించుటకు యోగాంధ్ర కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని భావిస్తూ ఈ ప్రాంతంలో చక్కటి వాతావరణం లో యోగా నిర్వహించారు. 1500 మందికి పైచిలుకు ప్రజలు పాల్గొని యోగాలో సాధన చేస్తూ మేము సైతం యోగాంధ్రా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవుతున్నామని చాటి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్వయంగా సూర్య నమస్కారాలను చేస్తూ యోగ విశిష్టతను చెప్పకనే చెప్పారు. ఒక శిక్షకునిలా మారి యోగా కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమానికి స్ఫూర్తిదాయ కంగా నిలిచారు. యోగా శిక్షకులు మోహన్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ వివిధ యోగా ఆసనాలను నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ డబ్బులు కంటే ఆరోగ్యం ముఖ్యం అన్నారు. సూర్య నమస్కారాలు ప్రతిరోజు ఆచరిస్తానని, సూర్య నమస్కారాలు చక్కటి ఆరోగ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. 3250 మంది యోగ శిక్షకులు నమోదు అయ్యారని గ్రామ మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నా యని తెలిపారు. తోటపల్లి రిజర్వాయర్ మంచి పర్యాటక ప్రదేశం అన్నారు. ఈ ప్రదేశాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్ తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టకు చర్యలు చేపడుతున్నామన్నారు. పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ యోగా అలవాటుగా మారాలన్నారు. యువత ఇంటర్నెట్లో మునుగుతూ శారీరక వ్యాయామం ఏమాత్రం లేకుండా ఉంటున్నారని ఆరోగ్యానికి అది మంచి పరిణామం కాదన్నారు. ప్రతిరోజు యోగాను కనీసం అరగంట చేయడం వలన దానిపై శ్రద్ధ పెరిగి చక్కటి యోగాను చేసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసము పెరుగుతుందని, ప్రతి కుటుంబంలో ఇది భాగం కావాలని తద్వారా సమాజంలో బలపడాలని ఆయన ఆకాంక్షించారు. 25 సంవత్సరాలుగా యోగ సాధన చేస్తున్న మరడాన తవిటి నాయుడు, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న తరువాత కూడా యోగ సాధన చేస్తున్న ద్వారపురెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో పాల్గొన్న సాహితీ తదితర విద్యార్థులు, యోగ సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్ కృష్ణ వేణి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా టి జగన్మోహన రావు, ఆర్ బి ఎస్ కె జిల్లా సమన్వయ అధికారి డా పి ఎల్ రఘు కుమార్, ప్రోగ్రామ్ సమన్వయ అధికారి డా.డి వెంకట రమణ, ఐటిడిఏ ఏ పి ఓ మురళీధర్, సహాయ గణాంక అధికారి ప్రసాద రావు, ఏఇ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ లో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: పాడేరు జిజిహెచ్ లో ఏర్పాటు చేసిన ఎబిలిటీ పీపుల్ రిహాబిలిటేషన్ సెంటర్ సేవలను అవసరమైన రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం జిజిహెచ్ లో ఏర్పాటు చేసిన ఎబిలిటీ పీపుల్ రిహాబిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కేంద్రం గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణను పెంచు తుందన్నారు. అదేవిధంగా రిహాబిలిటేషన్ కేంద్రం ద్వారా , ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ మరియు ప్రోస్టేటిక్స్ థెరపీ వంటి సమగ్ర పునరావాసాన్ని అందించడం ద్వారా వారి జీవితాలను మారుస్తుందని, శక్తిని పుంజుకుంటారని వివరించారు. పేద వర్గాలకు ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండటంలో ఒక ముఖ్యమైన అడుగు ముందుకు పడిందన్నారు. గిరిజన ప్రాంతంలోని వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుని కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఫౌండర్ దిలీప్ పాత్రోను కలెక్టర్ అభినందించారు. మన పేద వర్గాలకు, ముఖ్యంగా భౌగోళిక, మౌలిక పరిస్థితుల సవాళ్లు తరచుగా ఎదురయ్యే పరిస్థితులలో వైద్య సంరక్షణ ముఖ్యంగా ఎబిలిటీ కేంద్రం ఏర్పాటు అత్యంత కీలకమన్నారు.

సకాలంలో వరి విత్తనాల కొరకు ప్రతిపాదనలు పెట్టాం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో గిరిజన రైతులకు పలు రకాల వరి విత్తనాలు ప్రతి పాదన పెట్టామని, వరి విత్తనాలు రాగానే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 300 క్వాంటల్స్ వరి విత్తనాలు పంపిణీ చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. 1199 క్వాంటల్స్ వరి విత్తనాలు ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టామని, విత్తనాలు రాగానే ఈ వారంలో రైతులకు విత్తనాలు పంపిణీ పూర్తి చేస్తామని అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని భరోసా ఇచ్చారు.

చంపపట్టి కాజ్వేకు గ్రహణం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గతంలో కురిసిన హుదూద్ తుఫాన్ కు కొట్టుకుపోయిన శీలంగొంది రోడ్డు చంపపట్టి కాజ్ వే పునర్నిర్మానంకు గ్రహణం పట్టుకుంది. అప్పటినుంచి ఇప్పటివరకు సుమారు 11 ఏళు గడుస్తున్న పునర్నిర్మాణం చేపట్టకపోవడంతో శీలంగొంది ప్రాంత గిరిజనులు రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో గెడ్డను దాటలేక గిరిజనులు బయట ప్రపంచానికి రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ కాజ్ వేకు అనుకొని చంపపట్టి, శీలంగొంది జాకరవలస, కోసంగి కాలనీ, కోసంగి, ఉయ్యాల గూడ, గొందిగూడతోపాటు పలు గ్రామాలు ఆ గ్రామాలకు ఈ కాజ్వే ప్రధాన వంతెనగా ఉంది. అయితే వంతెన లేకపోవడంతో అనారోగ్యాలకు గురైన 108 అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి ఉండడంతో సకాలంలో వైద్య సేవలు అందడం లేదని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలంలో అనారోగ్యాల గురైన వ్యాధిగ్రస్తులకు డోలీలతో మోసుకుని గడ్డను దాటించవలసిన దుస్థితి ఏర్పడుతుందని అంటున్నారు. దీంతోపాటు గిరి జనులు సాగు చేసిన కూరగాయలు, అటవీ ఉత్పత్తులను వారపుసంతలకు తరలించి విక్రయించడానికి తరలించలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపన చేసి వదిలేసారు:-ఈ కాజ్ వే పునర్నిర్మాణానికి సుమారు గత నాలుగేళ్ల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికల ముందు అప్పటి స్థానిక ఎమ్మెల్యే పాల్గుణ హడావిడిగా శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. పలుమార్లు సిపిఎం, గిరిజన సంఘం నాయకులు ఆందోళన చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత గిరిజనులు అంటున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కాజ్వే పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

రాబోవు విద్యా సంవత్సరానికైనా భవనాలు సమకూరేనా?



లంబసింగి లో ఆశ్రమ వసతిగృహాలకు భవనాలు నిర్మించి, వసతులు కల్పించండి- విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ లంబసింగి లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమ వసతిగృహాలు వసతుల లేమితో సతమతమవుతున్నాయి. పర్యాటక ప్రాంతంగా, ఆంధ్ర కశ్మీర్ గా అందరినీ ఆకర్షిస్తున్న లంబసింగి లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహంలో భవనాలు లేక విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయునిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలం చెల్లిన భవనాలను కూల్చి నూతన భవనాల నిర్మాణాలకు పిల్లర్స్ నిర్మించిన గుత్తేదారుడు వాటిని ఆరంభ దశలోనే నిలిపి దశాబ్ద కాలం గడుస్తున్నా, నేటికీ ఆ భవన నిర్మాణం పిల్లర్ల దశలోనే దర్శనమిస్తుంది. సుమారు 600 పైగా విద్యార్థినిలు ఉన్న ఈ ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో భవనాల కొరతతో విద్యార్థినిలే గాక, ఉపాధ్యాయునిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే క్రమంలో బాలుర ఆశ్రమ వసతి గృహంలో భవనాలు ఉన్నా, పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణం జరగకపోవడంతో విద్యార్థులు చెప్పా పెట్టకుండా బయటకు వెళ్లిపోవడం, పశువులు, విష సర్పాలు వంటివి ఆశ్రమ పాఠశాలల ఆవరణలోకి రావడం జరుగుతుంది. ఇటువంటి అనేక సమస్యలు ఆంధ్ర కశ్మీర్ లంబసింగి ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులను ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లను, సిబ్బందిని వేధిస్తున్నాయి. రాబోవు విద్యాసంవత్సరానికైనా ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహ పాఠశాలలకు నూతన భవనాలు సమకూరేనా అని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర కశ్మీర్ లంబసింగిని అతిశీతల ప్రాంతంగా, పర్యాటక ప్రాంతంగా, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో ఆశ్రమ వసతి గృహాలకు సరైన భవనాలు, వసతులు లేక విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని రాబోవు విద్యాసంవత్సరానికైనా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యార్థినీ, విద్యార్థులు, ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి పొందిన వారంతా మరింత ఎదగాలి

కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అభ్యర్థులందరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడేరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ వద్ద జరిగిన జాబ్ మేళాలో ఎంపికైన 54 మందికి నియామక పత్రాలను ఐటిడిఎ సమావేశ మందిరంలో కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాల వల్ల అనేక మంది ఉపాధి పొందుతున్నారని, వారంతా మరింత కష్టపడి మెరుగైన అవకాశాలు పొందాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో తొమ్మిది కంపెనీలు పాల్గొన్నాయని, 183మంది నిరు ద్యోగ యువత హాజరు కాగా 54 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మరో 34 మందిని తదుపరి ఇంటర్వ్యూ దశకి ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. రోహిణి కలెక్టర్ కు వివరించారు.

కిశోర బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో కిశోర బాలికలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నీలిమ మాట్లాడుతూ వయసులో ఉన్న బాలికల కోసం వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాలలో బాల్యవివాహాల నివారణ, కౌమారదశ గర్భధారణ నివారణ, పాఠశాలల్లోవెళ్ళుట, కాలేజీ నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏజెన్సీ డాక్టర్ అచ్యుత్ జనపరెడ్డి ను ట్విట్టర్ ద్వారా ఆరోగ్యశాఖ మంత్రి అభినందన

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అచ్యుత్ ను రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ అభినందించారు. ఈనెల 28వ తేదీన ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి గిరిజన గర్భిణీకు మార్గమధ్యంలో ప్రసవం జరిపించి తల్లి బిడ్డను సురక్షితంగా రక్షించిన డాక్టర్ అచ్యుత్ సేవలను కొనియాడారు. పత్రికల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి తన ఎక్స్ ఖాతాలో ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న డాక్టర్ అచ్యుత్ కు అభినందనలు. కొన్ని ప్రతికూల పరిస్థితులలో కూడా అంకితభావంతో సేవలందిస్తూ పవిత్రమైన వైద్య వృత్తికి వన్నె తెస్తున్న వైద్య సిబ్బందికి వందనాలు అని ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొయ్యూరు: మండలం లోనీ వివిధ రకాలుగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందుగానే అందజేస్తున్నట్లు ఎంపీడీవో జిడివి ప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు కొయ్యూరు మండలంలో ఉన్న 23 సచివాలయాల పరిదిలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాలతో సైతం 7528 మందికి రూ.3 కోట్ల 14 లక్షల 61 వేల 500రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. వృద్యాప్య, వితంతు, వికలాంగులతో పాటు ఇతర పింఛన్ల దారులకు ఒకే రోజు శతశాతం నేరుగా అందజేసేందుకు ఇప్పటికే తగిన అదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే (అంటే జూన్ 1వ తేది ఆదివారం కావటంతో) లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా శనివారం 31 వ తేదీనే మండలంలో పింఛన్ల పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు.

ఐటీడీఏ పీఓ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్ ప్రక్రియ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి, డిడి అన్నదొరై ఆధ్వర్యంలో శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బదిలీలు 88 మంది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మరియు 04 గురు హెచ్ డబ్ల్యు ఓ లకు బదిలీలు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. బదిలీలు వివరాలు, ప్రధానోపాధ్యాయులు 05,తెలుగు 12,హిందీ 14,ఇంగ్లీష్ 12,గణితం 10, ఫిజికల్ సైన్స్ 08, బయోసైన్స్ 09,సోషల్ 06, పిఈటి మెన్05, ఎల్ఎఫ్ ఎల్ హెచ్ ఎమ్ 05, పిఈటి ఉమెన్ 02 మొత్తం 88 హాస్టల్ వెల్ఫేర్ అధికారులు 04మందికి బదిలీల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో చినబాబు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్.బి.కె లకు గ్రహణం

- విత్తనాల నిల్వకు అవస్థలు -ప్రత్యామ్నాయం చూస్తాం :ఏవో

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు అసంపూర్తిగా ఉన్నాయి. మండలంలో కొన్నిచోట్ల ఆర్ బి కే లు పూర్తయినప్పటికీ గుత్తేదారులకు బిల్లులు అందకపోవడంతో అవి ప్రారంభానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో మండలంలో అనేక పంచాయతీల్లో కూడా రైతు భరోసా కేంద్రాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇటీవల ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా ఆందోళనకరంగా మారింది. ఖరీఫ్ సీజన్ అవసరమైన విత్తనాలను రైతులకు సకాలంలో అందించాలని కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో యుద్ధప్రాతిపదికన విత్తనాలను ఆయా రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేస్తుంది .ఇందులో భాగంగా మండలానికి అవసరమైన 2400 క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాల కోసం వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సుమారు 18600 ఎకరాల్లో వరి సాగు జరగనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు సంబంధించి 2400 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం ఉండగా ,తొలి విడత కింద కొన్ని పంచాయతీలకు ప్రస్తుతం సరఫరా జరుగుతుంది. వీటిలో ప్రధానంగా 1064 రాకపు విత్తనాలు తో పాటు సోనా, సాంబ మసూరు, సంపద స్వర్ణ,1121 రాకపు విత్తనాలు అధికంగా రైతులు కోరుతున్నారు. వీరి డిమాండ్ ను బట్టి తొలి విడత కింద ప్రస్తుతం 1064, సోనామసూరి వంటివి పంపిణీ చేస్తున్నారు. అయితే వీటిని నిల్వ చేసేందుకు పూర్తిస్థాయిలో రైతు భరోసా కేంద్రాలు అందుబాటులో లేక ఆయా గ్రామ సచివాలయంలో భద్రపరుస్తున్నారు. దీంతో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి విధి నిర్వహణకు ఆటంకంగా విత్తనాల నిల్వలు మారాయి అని చెప్పాలి. మరికొన్ని పంచాయతీ పరిధిలో విత్తనాల బస్తాలను ఆయా రామ్ భజన మందిరాల్లో ఉంచుతున్నారు. ఈ పరిస్థితుల్లో మండలంలోని పెద బొండపల్లి గ్రామానికి మంజూరైన విత్తన బస్తాలను రైతు భరోసా కేంద్రంలో నిల్వ చేసేందుకు ఆయా గుత్తేదారు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో శుక్రవారం ఒక దశలో వివాదాలకు కేంద్ర బిందువు అయింది. విషయం తెలుసుకున్న సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు గుత్తిదారుడికి నచ్చచెప్పి ఆర్బికే తాళాలను తీసి విత్తన బస్తాలను భద్రపరిచారు. ఈ పంచాయతీ కు తొలి విడత కింద 1064 రకపు విత్తనాలు 300 బస్తాలు రాగా, సోనా 80 సాంబ 60 బస్తాలు వచ్చినట్లు సంబంధిత వ్యవసాయ అధికారులు వివరించారు. ఆర్.బి.కెల వ్యవహారంపై మండల వ్యవసాయ శాఖ అధికారికి వివరణ కోరగా విత్తన కొరత రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ముందస్తుగానే అవసరమైన విత్తనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామని వివరించారు ఎక్కడా కూడా రైతులు విత్తనాలు కోసం ఆందోళన చందన అక్కర్లేదని బ్లాక్ మార్కెట్లో వెతుకుతున్న కొరత సృష్టించిన చర్యలు తప్పవని అన్నారు. కొన్నిచోట్ల రైతు భరోసా కేంద్రాల్లో అవస్థలు ఉన్న మాట వాస్తవమేనని అందుకుగాను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

ఆధార్ లింక్ తప్పనిసరి పోస్టల్ అధికారులు స్పష్టీకరణ

విశాలాంధ్ర-చింతపల్లి : అనకాపల్లి డివిజన్ పరిధిలో తపాల శాఖలో ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసినట్లు డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ చుక్క శ్రీనివాసరావు అన్నారు. ఈ శాఖలో 45 తపాల కార్యాల యాలు, 2 ప్రధాన తపాల కార్యాలయాలు, 559 శాఖ తపాల కార్యాలయాల్లో ఆధార్ లింకింగ్ కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నదని, డెబిట్ బెనిఫిట్ ట్రాన్సర్ (డిబిటి) పథకాల లబ్దిదారులు తపాల ఖాతాల్లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఐ) లింకు లేకపోవడం వల్ల ప్రభుత్వ నిధులు జమ కాకుండా అవరోధం ఏర్పడుతోందని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉపకార వేతనాలు వంటి పథకాలు వచ్చే నెల నుంచే అమలులోకి రానుండగా, ఇంకా సుమారు మూడు లక్షల మంది లబ్దిదారులు తమ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయలేదని, ఈ పరిస్థితిలో లబ్దిదారులందరూ తక్షణమే తమకు సమీపంలోని తపాల కార్యాలయాల ద్వారా ఆధార్ అనుసంధానం పూర్తి చేసుకోవాలని సూచించారు. లేదంటే ప్రభుత్వసహాయం అందడంలో జాప్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తపాల శాఖలో ఖాతాకు ఆధార్ లింకింగ్ చేయలేని వారు, ప్రత్యామ్నాయంగా ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపిపిబి) ఖాతా ప్రారంభించుకొని ప్రయోజనం పొందాలని ఆయన తెలిపారు.

వైకాపా తీసుకువచ్చిన పథకాలను నిర్వీర్యం చేసే కుట్ర

కూటమి ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనం

వైకాపా మండల అధ్యక్షుడు గణబాబు

విశాలాంధ్ర-చింతపల్లి: వైకాపా తీసుకువచ్చిన సంక్షేమ పథకాల ను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రలకు తెర తీయడం ఆ ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనం అని వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ సూపర్ సిక్స్ పేరిట నూతన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత వైకాపా ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే కార్యక్రమాల పై దృష్టి సారించడం బాధాకరమన్నారు. తెదేపా సూపర్ సిక్స్ పథకాల మోస పూరిత హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు నిలువునా మోసపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల పేరిట ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఇచ్చిన హామీలలోని పథకాలు అమలు చేయక పోగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరిచిన అనేక సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిదర్శనం అన్నారు. ఈ క్రమంలోనే నిత్యవసర సరుకులను ప్రజలచెంతకు చేర్చి అందించే ఎండియు వాహనాలను రద్దు చేసి, పాత పద్దతులలో రేషన్ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే కార్యక్రమానికి ఈ ప్రభుత్వం తెర తీసిందని ఆయన విమర్శించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలోనూ, సార్వత్రిక ఎన్నికలలోనూ ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

చట్టాలు జీవోలను రక్షించకపోతే జాతి మనుగడ కష్టం

కూనవరం జడ్పీటీసీ గుజ్జా విజయబాబు

విశాలాంధ్ర-చింతూరు: మన ఆదివాసి చట్టాలను జీవోలను రక్షించకపోతే జీవన మనుగడే కరువైపోతుం దని, రోజుకో చట్టాన్ని రోజుకో జీవోని తొలగిస్తూ 5వ షెడ్యూల్ ప్రాంతం నుండి ఆదివాసులను దూరం చేయడానికి ప్రభుత్వాలు చేస్తున్న కుట్రగా పరిగణించాలని చింతూరు ఐటీడీఏ ఎదురుగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 16వ రోజు దీక్షలో కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయబాబు పాల్గొని తమ మద్దత్తు తెలిజేస్తూ ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు. 16వ రోజు దీక్షలను శ్యామల సుబ్బయ్య మాస్టారు ప్రారంభించగా కూనవరం మండలం జగ్గవరం, అయ్యవారిగూడెం,కొండయిగూడెం,యూత్ మరియు పెద్దలు పాల్గొనగా యూత్ నాయకులు కరక రాజ్ కుమార్ మాట్లాడుతూ మాలాంటి ఆదివాసి నిరుద్యోగులు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో ఉన్నారని ఆదివాసి జేఏసీ చేస్తున్న ఈ దీక్షలకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని,యువతరం తలుసుకుంటే ఎంతటి ప్రభుత్వాలైనా దిగి రావాల్సిందేనని యువతరం ఆదివాసీ జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు పాల్గొని మన సత్త ఏంటో పాలకులకు తెలియజేయాలనీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా,చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, మండల ప్రజా ప్రతినిధులు కట్టం.లక్ష్మి, తెల్లం.నిరోషా, కరక.వెంకన్నబాబు, మడకం.పూర్ణ, అలాగే వీఆర్పురం నాయక పోడు సంఘం నాయకులు వేటకాని.మల్లయ్య,సోడే కన్నయ్య, మడకం మల్లయ్య, మిరియాల రమేష్, నూపా శేఖర్, మడకం శివ, సోడే జోగారావు, సోడే వీరబాబు, వద్దం రాజు, మడకం నాగరాజు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్వాసిత రైతులకు భూమికి భూమి ఇవ్వాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామ రాజు జిల్లా మండలం లోని గుండుగూడెం చింతరేగుపల్లి గ్రామాలకు చెందిన రైతులు పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసిత రైతులకు భూమికి భూమి ఇవ్వాలి అని సర్పంచ్ పిట్ట రామారావు పిసా కమిటీ ఉప అధ్యక్షుడు కోటం జయరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న రైతు భూమికి భూమి ఇస్తానని చెప్తున్న అధికారులు గుండుగూడెం చింతరేగుపల్లి రైతులకు పక్క గ్రామంలో పత్తిపాక విలేజ్లో ఒక్కొక రైతుకి నాలుఎకరాలు ఐదు ఎకరాలు ఇలా భూమి ఉంది కనుక ఎవరైతే రైతు ఉన్నారో ఆ రైతుకి గుండుగూడెం విలేజ్లో ఆ భూమి ఇచ్చినట్టుగా అధికారులు దీని మీద దృష్టి పెట్టాలని ఎందుకంటే రైతేమో గుండుగూడెం విలేజ్ లో ఉంటే పొలమేమో పత్తిపాక చింతరేగుపల్లి కన్నాయిగూడెం విలేజ్లో పొలాలు ఉన్నాయి కావున స్థానికంగా ఉన్న రైతుకి ఎక్కడైతే ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తారో అక్కడే భూమికి భూమి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని అలాగే జిల్లా కలెక్టర్ చింతూరు పి ఓ, ఎస్ డి సి వారిని ఎమ్మార్వో మేడం ని భూమికి . భూమి, ఇవ్వాలని అధికారులను కోరుతున్నామని ఓ ప్రకటనలో వారు తెలిపారు.

యోగాతో శరీరానికి ఉత్తేజం: ఎంపీడీవో

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకుంటే శరీరం ఉత్తేజం తో పాటు మానసిక ఆనందం, ప్రశాంతత లభిస్తుందని ఎంపీడీవో రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు యోగాంధ్ర మాసంతపు ఉత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో యోగాసనాల శిక్షణ నిర్వహించారు. యోగ గురువులు హాజరై ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ యోగ మూలంగా శరీరాన్ని, మెదడును అదుపులో ఉంచుకోవచ్చు అని, ప్రాయాణామాయ మూలంగా ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. శరీరంలోని నాడీ వ్యవస్థ పాటు మెదడు చురుగ్గా పనిచేసేందుకు యోగ ఎంతగానో దోహదపడుతుందని, ఇది నేటి అధునాతన యుగంలో వచ్చిన ప్రక్రియ కాదని పూర్వం నుంచి ఋషులు కనుగొన్న వ్యాయామం అని వివరించారు. ఈ శిక్షణ తరగతులకు మండల పరిషత్ కు చెందిన అనేక విభాగాల ఉద్యోగులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది సిడిపిఓ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

పండగ వేల ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

పట్టణ పౌర సంక్షేమ సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గ్రామ దేవత పండగ సమీపిస్తున్న వేళ పార్వతీ పురం పట్టణంలో ప్రజలకు అవసరమైనంత మంచినీటి సరఫరా చేయాలని, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని, పారిశుద్ధ్యం మెరుగుకు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ మేనేజర్ లక్ష్మి, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల నాయుడు లకు పట్టణ పౌర సంక్షేమ సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించి సమస్యల తీవ్రతను వివరించారు.ఈ సందర్భంగా పాకల సన్యాసిరావు, గొర్లి వెంకటరమణ, బి వి రమణ తదితరులు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పార్వతిపురం పట్టణంలో మంచినీటి సరఫరా అనేక సంవత్సరాలుగా తీవ్ర సమస్యగా ఉన్నదని, మంచినీటి సరఫరా మెరుగుకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 67 కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టలేదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మంచినీటి సరఫరాలో వున్న సమస్యలను అధిగమించి పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా చేసేందుకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ దేవత పండగకు లక్షలాదిమంది ప్రజలు వచ్చే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు తక్షణమే ఫాగింగ్ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు, పండగ వేల విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని దానికి తగిన విధంగా ట్రాన్స్ఫార్మర్లు ఇతర యంత్ర సామాగ్రిని, సిబ్బందిని సమకూర్చి పట్టణంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు, దీనికి లివిద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ నాయుడు,ఏ డి ఈ రమణమూర్తిలి స్పందిస్తూ ఇప్పటికే పట్టణంలో పూర్తిస్థాయిలో మెయింటెనెన్స్ పనులు చేశామని, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు తగిన విధంగా యంత్ర సామాగ్రిని, సిబ్బందిని సమకూర్చు కున్నామని పండగ వేల ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లి గంగాధర్, శంకరరావు పాల్గొన్నారు.

రీవెరిఫికేషన్ మరో అవకాశం కల్పించండి

పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీను శుక్రవారం పాత్రికేయులలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టెన్త్ ఇంటర్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల్లో కొంత మంది విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావడం జరిగిందని ఫెయిలైన విద్యార్థులు పాస్ అవ్వటం జరిగిందని దీని దృష్ట్యా విద్యార్థులు ప్రయోజనార్థం టెన్త్ ఇంటర్ విద్యార్థులకు కౌంటింగ్ రీ వెరిఫికేషన్ కొరకు మరో అవకాశం ప్రభుత్వ కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు పాపాని బద్రి,ఆలీ,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

డిఐఈఓ నాగేశ్వరరావుకి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అభినందనలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వై నాగేశ్వరరావును పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు తెర్లి రవి కుమార్, ఎస్.శ్రీనివాసరావు, ఆకుల రాజు భాస్కర రావు, సత్యానంద్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం చేస్తే సహించం...!

మీ సమస్యల పరిస్కారానికి మేంఅండగా ఉంటాం : సాయి కృష్ణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీపథకంలో ఉపాధి శ్రామికుల సమస్యల పరిస్కారానికి,కృషి చేస్తానని, శ్రామికులకు అన్యాయం చేస్తే సహించబోమని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డిగూడెం, పంచాయతీలోగల వి.ఆర్.పురం గామశివారులో పనిచేస్తున్న శ్రామికులను జనసేన పార్టీమండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ శ్రామికులను కలిసివారి సమస్యలు అడుగగా!గతవారంలో పనిచేసిన వారికి సంబంధించి సుమారు 600 పైగా మస్తర్లు జాబ్ కార్డులో ఎక్కించలేదని, ఆయన ముందు వాపోయారు. ఇది ఒకసారి కాదని రెండవసారి జరిగిందని,మా కష్టాన్నిఅధికారులుదోచుకుంటున్నారని,ఉపాధి శ్రామికలు దీనంగా చెప్పారు.వారంరోజులు చేసిన పనికి,నాలుగు రోజులకే వేతనం కడుతున్నారని విన్నవించుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులసమస్యపై సంబంధిత అధికారులను ఫోన్లో అడగగా!ఆ ప్రదేశానికి హాజరై టెక్నికల్ ఇష్యూ వలన డిలీట్ అయిపోవడం జరిగిందని ఏ.పీ.వో శ్రీనివాసరావు,తెలియజేశారని ఇది ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు. ఉపాధి శ్రామికలకు ఇలాంటి టెక్నికల్ సమస్య కారణాలు ఏమిటని,ఆయన నిలదీశారు.ఉపాధి శ్రామికులు మాదృష్టికి సమస్యతీసుకురావడం వల్ల ఇదివెలుగులోకి వచ్చిందని, పరిస్థితిఏంటని? ప్రశ్నించడం జరిగిందిని చెప్పారు. పనిచేసే స్థలంవద్ద కనీస సదుపాయాలు లేవని, నీరు, మెడికల్ కిట్లు,నీడ కోసం టెంట్లు వంటివి ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించారు.మస్తర్ల విషయంలో శ్రామికులకున్యాయం చేయాలని, అదేవిధంగా వారికి అన్యాయంచేసే క్రమంలో ఎవరైతే అధికారులు ఉన్నారో విచారణ జరిపివారికి తగిన చర్యలు తీసుకునేలా!శ్రామికుల తరపున అండగా నిలుస్తామన్నారు.ఈసమస్య పై అవసరమైతే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, దృష్టికి తీసుకెళ్లేందుకు, వెనుకాడనిబోమని, హెచ్చరించారు. ఏ.పీ.ఓ,శ్రీనివాస్ మాట్లాడుతూ! శ్రామికులకు తగిన న్యాయం చేస్తామని ఈ తప్పు ఎక్కడ జరిగిందో ఎం.పి.డి.ఓ కి తెలియజేసి విచారణ జరిపిస్తామని, ఇప్పటినుండి విధులు సక్రమంగా జరిగేలా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ,ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీళా రాణి,మండల కార్యదర్శి బాగుల అంజనరావు,మండల యూత్ నాయకులు ముంజవు సాయిరాం,మాచర్ల వేణు, అధికారులు,ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

యోగా వల్ల మానసిక ప్రశాంతత కార్యదర్శి సంధ్యారాణి

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: రాజవొమ్మంగి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాసనాల తరగతులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా కిశోర బాలికలకు,విద్యార్థులకు స్థానిక పంచాయతీ ఆఫీస్ ఆవరణలో శుక్రవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. పలు యోగాసనాలు వారికి నేర్పించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ అభ్యర్థుల తోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-వై.రామవరం: ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ అభ్యర్థుల తోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని మండల గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం గిరిజన సంఘం నాయకులు కె.శాంతిరాజు ఆధ్వర్యం లో యార్లగడ్డ,వై.రామవరం లలో సచివాలయం,తహసీల్దార్ కార్యాలయం లో దీని పై వినతి పత్రాలు అందించారు.అలాగే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమం లో నాయకులు గడుతూరీ మల్లికార్జునరావు, వల్లాల లక్ష్మణరెడ్డి, మురళి, విక్కి, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్ధి బీరువా వితరణ

విశాలాంధ్ర-కురుపాం: జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి 1983 బి84 టెన్త్ క్లాస్ బ్యాచ్ అయినా కొత్త కోట మురలీకృష్ణ స్కూలుకి ఒక ఐరన్ అల్మరాన బహుకరించారు మన స్కూల్ అభివృద్ధికి ఇంకా సహాయం చేస్తాను అని ఆయన తెలిపారు. అలాగే ఆయనను స్కూల్ సిబ్బంది ధన్యవాదములు తెలుపుతూ మీలాంటి బ్యాచ్ ఉండడం మన ఊరికే ఆదర్శప్రాయముగా అవుతుందని ప్రధాన ఉపాధ్యాయులు తోటశంకర్రావు ప్రశంసించారు. ఉఫాద్యాయులు సంతోష్ కుమార్ పండా ,లక్ష్మీ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు కు చర్యలు

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రహదారులు భవనములు శాఖ ఆధ్వర్యంలో గ్రామం నడిబొడ్డున రహదారుల ఇరువైపులా అక్రమంగా నిర్మించిన భవనాలను తొలగించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ స్థలాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి, వాటిని తొలగించేందుకు అవసరమైన మార్కింగ్ పనులను అధికారులు శుక్రవారం పూర్తి చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, స్థానిక రెవిన్యూ అధికారులు రహదారులు భవనములు శాఖ స్థలాల్లో నిర్మాణాలను పరిశీలించి, అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించారు. ఈ ప్రక్రియలో, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగించేందుకు మార్కింగ్ ఇచ్చారు. ఈ చర్యలు రోడ్డు మార్జిన్ స్థలాలను రక్షించడంతో పాటు, స్థానిక ప్రజల భద్రత, రవాణా సౌలభ్యాన్ని కాపాడే లక్ష్యంతో చేపట్టబడ్డాయని. స్థానిక రెవిన్యూ అధికారులు ఈ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలను తొలగించే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, ఈ విషయంలో ఎవరైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని అధికారులు సూచించారు. ఈ చర్యలు స్థానిక ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ఈ తొలగింపు చర్యలు రోడ్డు మార్జిన్ స్థలాల యొక్క చట్టబద్ధమైన ఉపయోగాన్ని నిర్ధారించడంలో కీలకమైనవిగా అధికారులు భావిస్తున్నారు. మరిన్ని వివరాల కోసం స్థానిక రెవిన్యూ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

అధికారులు నిర్లక్ష్యం వల్లనే అక్రమ కట్టడాల జోరు

- షెడ్యూల్ ప్రాంతంలో దూరక్రమానాలు
- తొలగించడం అర్శించదగ్గ పరిణామం
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ భూములలో అలాగే గిరిజనేతరులు అక్రమ కట్టడాల జోరు కొనసాగిస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాడేరు సిల్వర్ నగర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో కిల్లో రాజారావు పాడేరు మండలం ఏ ఎస్ పి కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో పాడేరు ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఏజెన్సీలో ప్రభుత్వ భూములకు 1 /1959 ఎల్ టి ఆర్ వర్తించదని తీర్పును సవాల్ చేసి, నేసనల్ ట్రైబల్ కమిషన్ నోటీసు జారీ చేసిందని 1/70 అమలు ప్రాంతంలో ఎల్ టి ఆర్ వర్తించదని తీర్పు చట్టం విరుద్ధం అని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు చర్యలు తీసుకోవాలని చర్చించడం జరిగిందన్నారు.అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఆక్రమణ లు తొలగించడం కోసం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఇచ్చిన పిర్యాదు పై అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు తో షెడ్యూల్ ప్రాంతంలో దూరక్రమణలు తొలగించడం హార్శించదగ్గ పరిణామన్నారు. ఈ విషయమై అల్లూరి జిల్లా కలెక్టర్ దీనేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అలాగే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ్ కి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.ఏజెన్సీలో చెరువులు. కుంటలు,పోరింబోకు భూములు గయాలు చిత్తడి నేల.ప్రభుత్వ క్వార్టర్ లు వివిధ శాఖ ల అధికారులు నివాస గృహాలు పక్కన కాలి స్థలం లు లో ఆక్రమణ తొలగించడం కోసం పలుమార్లు ఫిర్యాదు చేసిన కలెక్టర్. జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మండలం స్థాయి అధికారులు పాటించడం లేదని, మండల వీఆర్వో, ఎం.ఆర్.ఐ, సెక్రెటరీ ఏవో అలాగే ఆర్ డి లు స్పందించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ప్రత్యేకంగా ప్రతీ ఆదివారం భూ సంబందించిన అక్రమ కట్టడాలు జోరుగా జరుగుతుందని అధికారులు స్థానికంగా ఉండకపోవడం వలన ఇలాంటి అక్రమలు జరుగుతుందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి చారించాలన్నారు. టూరిజం ఏరియాలో జిల్లా కలెక్టర్ ప్లాస్టిక్ నిషేధం విధించిన ఎక్కడ కూడా అమలులో లేదని,మండలంలో అధికారులు అవగాహనా లోపంతో పచ్చని ఏజెన్సీ టూరిజం ప్రాంతం ఎక్కడ చుసిన ప్లాస్టిక్ వ్యర్ధాలుతో నిండి చికెన్ వ్యర్థలతో దుర్గంధం వెదజల్లుతు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఇలాంటి సమస్యల పైన జిల్లా అధికారులు ద్రుష్టి పెట్టి పరిష్కారిస్తే పర్యావరము కాపాడుటకు జిల్లా ప్రథమ స్థానం లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిల్లో రాజారావు. సోమేల బాలరాజు. సోమేల చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడితే బయటకంటే బస్సులలోనే ఇబ్బంది

- నాన్ స్టాప్ సర్వీస్ లలో నానిపోయిన సీట్లలో కూర్చుని ప్రయాణం
- ఆర్టీసీలో చార్జీల మోత తప్ప, మెయింటెనెన్స్ లేదని

ఆరోపిస్తున్న ప్రయాణికులు



విశాలాంధ్ర-చింతపల్లి : నర్సీపట్నం విశాఖపట్నం నాన్ స్టాప్ సర్వీసులలో ప్రయాణికులకు చార్జీల మోత తప్ప, ఆ బస్సులలో ఎటువంటి సౌకర్యాలు (మెయిన్టెనెన్స్) కల్పించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సక్రమంగా లేని సీట్లు ఒకవైపు, వర్షం పడితే బయట కంటే బస్సులోనే తడిసిపోయే పరిస్థితి మరోవైపు అన్నచందంగా నాన్ స్టాప్ సర్వీసులను అధికారులు నడుపుతున్నారు. చార్జీల పెంపుపై ఉన్న శ్రద్ధ అధికారులకు బస్సులో సౌకర్యాల కల్పనపై లేదని, శుక్రవారం అకస్మాత్తుగా కురిసిన వర్షానికి నాన్ స్టాప్ ఆర్టీసీ సర్వీసు లోని సీట్లన్నీ తడిసిపోవడంతో ప్రయాణికులు కూర్చునే పరిస్థితి కూడా లేకుండా తయారయింది. దీంతో నూట నలభై రూపాయలు వెచ్చించి టిక్కెట్లు తీసుకున్న ప్రయాణికులు గత్యంతరం లేక అదే సీట్లలో కూర్చుని ప్రయాణించవలసిన దుస్థితి దాపురించింది. దీంతో ప్రయాణికులు ఆర్టీసీపై అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేసే ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు కల్పించే సదుపాయాలు ప ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎం.డి.ఎం. బకాయిలు ఇప్పించండి



విశాలాంధ్ర-జీ మాడుగుల: జిల్లాలో గల మొత్తం. ఎంపీపీ మరియు జీపీఎస్ స్కూల్ కు సంబందించి మిడ్డేమీల్స్ బకాయిలు వెంటనే అంద జేయాలని ఎల్ చిన్నారావు, ఎట్కు సూరిబాబు మిడ్డెమిల్స్ వర్కర్స్ ఆందోళన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.జనవరి నెల నుంచి ఇప్పటికీ 4 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఎండీఎం నిధులు స్కూల్ ఎంప్లాయిమెంట్ ఖాతలో జమ కాలేదనీ. అందుకు మేము అంత చాలా ఇబ్బంది పడుతున్నామనీ . మరల జూన్ నెల 12వ. తేదిన పాఠశాలలు పుణప్రారంభం అవుతున్నాయని పిల్లలకు భోజనాలు ఎలా పెట్టాలని , మిడ్డెమీల్స్ కు కావలసిన వంట సామగ్రి. కూరగాయలుఎలా కొనిపెట్టాలని ప్రభుత్వము వారినీ అడుగుతున్నామన్నారు . 4 నెలల బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో వి నూకరాజు, చంటిబాబు, కృష్ణవేణి తదితరుల పాల్గొన్నారు.

వీడివీకే కేంద్రాలకు యంత్ర పరికరాలు సరఫరాకు టెండర్లు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలోని వీడివీకే కేంద్రాలకు యంత్ర పరికరాలను సరఫరా చేయుటకు శుక్రవారం ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి టెండర్లను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ టెండర్ దక్కించుకున్న వారు సకాలంలో యంత్ర పరికరాలను వీడీవీకే కేంద్రాలకు సరఫరా చేయాలని అన్నారు. ఈ టెండర్ కార్యక్రమంలో ఏడుగురు టెండర్ దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, పీహెచ్ వో గణేష్, వెలుగు డిపియం రవి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల కు ప్రత్యేక డీఎస్ సీ నో టిఫికేషన్ విడుదల చేయాలి



విశాలాంధ్ర-హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్ సీ నుండి ఏజెన్సీ టీచర్స్ పోస్టులు మినహాయించి గిరిజనుల కు ప్రత్యేక డీఎస్ సీ నో టిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్య క్షులు తాపుల కృష్ణారావు డిమాండ్ దేశారు. శుక్రవారం హుకుంపేట మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన సంఘం భవనంలో జీపుజాతా పోస్టర్ ను ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ లో గిరిజన ప్రాంతానికి తీవ్ర గా అన్యాయం జరిగిందన్నారు.గిరిజన ప్రాంతానికి ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకొచ్చి గిరిజన స్పెషల్ డిఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31న సీతంపేట లో జీపుజాతా ప్రారంభం కానుందని, అరకు,పాడేరు నియోజ కవర్గంలో జూన్ 2,3 తేదీలలో జీపు జాత ఉంటుందని ఏజెన్సీ ప్రాంతం డీఎస్సీ అభ్యర్థులు,ఉద్యమకారు లు, గిరిజన ప్రజానీకం జీపు జాత సందర్భంగా మండల కేంద్రంలో జరుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి సొంటేని హైమావతి, మెరక చింత మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణరావు, కడిగిరి వైస్ సర్పంచ్ కే రామారావు, కొంతేలి వైస్ సర్పంచ్ దూరు కృష్ణమూర్తి, మండల నాయకులు అప్పారావు, లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

యోగా అలవాటు చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండండి

ఎంపీడీవో ఉమామహేశ్వరి



విశాలాంధ్ర-కురుపాం : యోగాను అలవాటు చేసుకుని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఎంపిడిఓ జె. ఉమామహేశ్వరి సూచించారు.శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం మీటింగ్ హాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎండిఓ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదగా ఎంఈఓ కార్యాలయం వరకు యోగేంద్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమలు జూన్ 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నయని, ప్రజలందరూ యోగా చేయడం ద్వారా మనసిక, శారీరక దృఢత్వాన్ని పెంచుకోవడంతోపాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఐసిడిఎస్, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది, అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

నారాయణ పురం బ్రిడ్జిపై నుండి పార్వతీ పురం-గౌరి పురం బస్సును పునరుద్ధరించాలి



విశాలాంధ్ర-బలిజిపేట: నారాయణ పురం బ్రిడ్జిపై నుండి పార్వతీ పుర్రం-గౌరి పురం బస్సును పునరుద్ధరించి, బలిజి పేట. వరకు నడపాలని, అలాగే నారాయణపురం వద్ద బైపాస్ రోడ్డును నిర్మాణం చేపట్టాలని గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా, నిరసన చేపట్టారు. అనంతరం తాసిల్దార్ గారికివినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు యమ్మల మన్మధరావు గేదెల సత్యనారాయణ బోగ్గాన భానుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి నారాయణ పురం వద్ద సువర్ణ ముకినదిపై బిడ్జినిర్మాణ పనులు గత 2 సం.: క్రితం పూర్తి అయినాయి గతప్రభుత్వం-ఇప్పుడున్న కూటమి ప్రభుత్వాం బ్రిడ్జిని ప్రారంబించ లేదు వెంటనే ప్రారంభించాలని. జిల్లాకేంద్రం పార్వతీపురం నుండి బలిజిపేట బస్సు నడపాలని గౌరిపురం బస్సు వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. నారాయణపురంలో ట్రాపిక్ ఊరిలో ఉన్నందున నీలకంత ఆలయం వద్ద నుండి అంకళాం పిల్లకాలువ మీదుగా బైపాస్ రోడ్డు ప్రభుత్వం నిరించి ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని కోరుతూన్నాం. ఆర్ టి సి, పంచాయితి, జిల్లా పరిషత్ అదికారులు కలుగు చేసుకోని ఆర్టీసీ బస్సు నడపాలని ఈరోజు తాసిల్దార్ కార్యాలయంనిరసన ధర్నా జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రెడ్డి వేణు వెన్నెల వేణుగోపాలు దన్నాన తిర్నాథ పిన్న వెంకటస్వామి, గంట్యాడ బలరామ నాయుడు లక్ష్మమ్మ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. నారాయణ పురం బ్రిడ్జిపై నుండి పార్వతీపుర్రం: ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు యమ్మల మన్మధరావు గేదెల సత్యనారాయణ బోగ్గాన భానుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వంనిదులు ఖర్చు చేసి నారాయణ పురం వద్ద సువర్ణ ముకినదిపై బిడ్జినిర్మాణపనులు గత 2 సం.: క్రితం పూర్తి అయినాయి గతప్రభుత్వం-ఇప్పుడున్న కూటమి ప్రభుత్వాం బ్రిడ్జిని ప్రారంబించ లేదు వెంటనే ప్రారంభించాలని. జిల్లాకేంద్రం పార్వతిపురం నుండి బలిజిపేట బస్సు నడపాలని గౌరిపురం బస్సు వెంటనే పునరుద్దరించాలి. నారాయణపురంలో ట్రాపిక్ ఊరిలో ఉన్నందున నీలకంత ఆలయం వద్ద నుండి అంకళాం పిల్లకాలువ మీదుగా బైపాస్ రోడ్డు ప్రభుత్వం నిరించి ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నట్టు చెప్పారు. ఆర్ టి సి, పంచాయితీ, జిల్లా పరిషత్ అదికారులు కలుగు చేసుకోని ఆర్టీసీ బస్సు నడపాలని ఈరోజు తాసిల్దార్ కార్యాలయంనిరసన ధర్నా జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రెడ్డి వేణు వెన్నెల వేణుగోపాలు దన్నాన తిర్నాథ పిన్న వెంకటస్వామి, గంట్యాడ బలరామ నాయుడు లక్ష్మమ్మ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భీంబాబుకు పరామర్శించిన పలువురు నాయకులు



విశాలాంధ్ర-జి.మాడుగుల: కడపలో మహానాడు కార్యక్రమానికి వెళ్లి అనారోగ్యానికి గురైన జి మాడుగుల తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాటి భీంబాబుకు శుక్రవారం ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు,జి మాడుగుల మండల పార్టీ కార్యదర్శి కొండపల్లి పిన్నయ్య దొర ,సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్ తన గ్రామమైన రచ్చపల్లి వెళ్లి పరామర్శించారు.

కొనసాగుతున్న యోగాంధ్ర శిక్షణ



విశాలాంధ్ర-సీతానగరం: యోగాసనాలతోనే మానవ జీవనాడులను ఉత్తేజపరుస్తాయని, నూతన ఉత్తేజం కలుగుతుందని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద జరుగుతున్న యోగాంధ్ర శిక్షకుల శిక్షణకార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకొనే విధంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. నిత్యం యోగా, ధ్యానం జీవితంలో భాగం కావాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం భాగ్యం కలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్య ఆంధ్ర సంకల్పాన్ని చేరుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, జూన్ 21 వరకు కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందన్నారు.వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది , అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, యోగశిక్షకులు పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ , ఆయుర్వేద డాక్టర్ తెర్లీ హేమాక్షి, సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉషారాణి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇళ్లా ప్రసన్న లక్ష్మి,యోగా శిక్షకుడు ఈదిబిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ..

శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ హుండీ ఆదాయం 3.99.618



విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామములో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానం చదురుగుడి మరియు వనం గుడి లు యొక్క ఆలయ హుండీలను ఈ దినం అనగా తేదీ 30-5-2025 శుక్రవారం దేవాదాయశాఖ పార్వతిపురం మన్యం జిల్లా ఉన్నతాధికారులు, కార్యనిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు రివున్నాయులు, పోలీస్ సిబ్బంది సేవకులు సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడమైనది. ఈ లెక్కింపులో చదురు గుడి హుండీల ద్వారా రూ,,2,34,399/-, వనం గుడి హుండీల ద్వారా రూ,,1,65,219/- వెరసి రెండు ఆలయంలకు కలిపి రూ,, 3,99,618/- ఆదాయం వచ్చినది. ఈ ఆదాయం తే 28-3-2025 నుండి 30- 5-2025ది) వరకు గల కాలమునకు వచ్చినది. ఈ హుండీలను దేవాదాయ శాఖ పార్వతీపురం మన్యంజిల్లా ఉన్నతాధికారులు ఆదేశముల మేరకు సాలూరు గ్రూపు దేవాలయముల కార్యనిర్వాహణ అధికారి శ్రీ టి. రమేష్ పర్యవేక్షకులుగా హాజరైతెరి . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ, శ్రీ తీళ్ల పోలి నాయుడు ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్ శ్రీమతి వెదుళ్ళ సింహాచలమమ్మ , శ్రీ నైదాన తిరుపతిరావు మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్, రివున్నాయులు శ్రీ అక్యాన నర్సింగరావు, గ్రామ పెద్దలు , మక్కువ ఏఎస్ఐ , మరియు పోలీస్ సిబ్బంది ఏపీజీవీ బ్యాంక్ ఉద్యోగుల, సేవకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ..

ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్, సాంకేతిక పరిజ్ఞానం తో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

మన్యం జిల్లా నేరసమీక్షా సమావేశంను నిర్వహించిన జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి





విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశంను శుక్రవారం నాడు నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు, గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు పురోగతి, ఎస్సీ ఎస్టీ కేసులు, ప్రయారిటి పిటి కేసుల స్థితిగతులు, ఎన్ డి పి ఎస్ కేసులు, మిస్సింగ్ కేసులు, సైబర్ నేరాలు, నాన్ బైలబుల్ వారెంట్లు, మరియు ఇతర కేసులపై సమీక్ష చేశారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగాసిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఈనేర సమీక్ష సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు సంభందించిన అధికారులను వారియొక్క కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్ లో నమోదు చేసారో లేదా అని అరా తీసారు. ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ పెండింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి గస్తీ సమయంలో వాహన తనిఖీ చెయ్యాలని, రోడ్ ప్రమాదాల నివారణకు పేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించాలన్నారు. శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ఎక్కువగా నమోదుకావలన్నారు.అంతర రాష్ట్ర చెక్ పోస్టులయిన పాచిపెంట , కొమరాడ, గుమ్మలక్ష్మిపురంల యందు సీసీ కెమెరాలతో గట్టి నిఘా ఉంచాలని, వాహన తనికీలు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తరుచుగా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారో లేదో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు .వాళ్ళతో మమేకమయి వారి ద్వార కొత్త విషయాలు తెలుసుకోవడం వలన పేలుడు పదార్థాలు, సిగెరేట్ , నాటుసారా ,గంజాయి వంటి వాటిని సులభంగా పట్టుకోవచ్చన్నారు. ర్యాగింగ్, మహిళల పైన జరిగే నేరాలు, రహదారి భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియ జేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి , కోర్ట్ కానిస్టేబుల్ కోర్ట్ సిబ్బంది తో సమన్వయం చేసుకొంటూ త్వరితగతిన సీసీ నంబర్లు సంబంధిత కోర్ట్ నుండివచ్చే విధంగా చూడాలన్నారు. ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ఉండకూడదు అని హెచ్చరించారు.గంజాయి సరఫరా, అమ్మకం, తాగడం సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని, రహదారులు గుండా అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాటు సారా కాచే పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనల నివారణ కొరకు పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. రైల్వే పోలీస్ల తో సమన్వయం చేసుకొంటూ లోకల్ పోలీస్ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది ట్రైన్ ల లో ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా తనికీలు చేయాలన్నారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ తో కలిసి నాటుసారా తయారి, రవాణా ను అడ్డుకట్ట వేయాలన్నారు. నేరాలు ను పునరావృతం చేసే నేరస్తులను గుర్తించి సస్పెక్ట్ షీట్స్ గాని పిడి యాక్ట్ గాని అమలు చేయాలన్నారు.ఈనేరసమీక్ష సమావేశం లో అదికారులుకు సీసీటీఎన్ఎస్, ఐ ఆర్ ఓ డి, ఈ రక్ష, ఈ సమన్స్, కర్మయోగి, సిఈఐఆర్, నిదాన్ వంటి అప్లికేషన్ మీద అవగాహన కల్పించారు.జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంతిని వినోద్ కుమార్ పొగాకు వల్ల కలిగే అనర్దాలు, కాట్పా యాక్ట్ గురించి అధికారులు వివరించి, స్కూల్స్,కాలేజీల నందు నిషేదిత పదార్ధాలు అమ్మకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ, వాటికీ సంబందించిన అపరాద రుసుముల గురించి తెలియజేసారు. అనంతరం జిల్లా ఎస్పీచేతుల మీదుగా పొగాకు వలన కలిగే నష్టాలు గురించి అవగాహన కలిపించే గోడ పత్రికలను ఆవిష్కరించారు. విధినిర్వహణలో ప్రత్యేకప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందికి జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ప్రశంస పత్రాలు అందజేశారు .జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు విశేష ప్రతిభ కనపరిచినఅధికారులు, సిబ్బందికి ఆయన చేతులు మీదగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అదే విధంగా వార్షిక ఫైరింగ్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనిపరిచిన అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈనేర సమీక్ష సమావేశంలో పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.రాంబాబు, ఎస్బి సిఐ రంగనాథం ,డి.సి.ఆర్.బి. సిఐ ఆదాం, సోషల్ మీడియా,సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, సీసీఎస్ సిఐ అప్పారావు ,ఏఆర్ ఆర్ఐలు రాంబాబు,నాయుడు, జిల్లాలోని సిఐలు ,ఎస్ఐలు, జీఆర్పి ఎస్సై, ఎక్సైజ్ సిఐ, ఐరాడ్ శ్రీధర్, జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంతిని వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని తట్టుకునేందుకు దివ్య ఔషధం యోగ

లోతుగెడ్డ పీహెచ్‌సీలో ఘనంగా యోగ కార్యక్రమం

విశాలాంధ్ర-చింతపల్లి: ఒత్తిడిని తట్టుకునేందుకు దివ్య ఔషధం యోగ అని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎల్. శివప్రసాద్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, శారీరక దృఢత్వాన్ని పెంచుతుందని, ఎంతటి ఒత్తిడి కలిగించే సమస్య అయినా సరే, యోగ ఆసనాల వలన ప్రశాంతంగా కళ్ళు మూసుకొని ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతత కలిగి, శారీరికంగా బలపడే అవకాశం ఉంటుందన్నారు. వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరు రోజుకు గంట పాటు యోగ చేస్తూ ప్రశాంతమైన జీవితం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగ తో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర -వీరఘట్టం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వీర ఘట్టాం నందు యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. యోగతో సంపూర్ణ ఆరోగ్యం మనుషులుకు లభిస్తుంది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వెంకటరమణ,తెలిపారు. ఈ యోగ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి, గౌరునాయుడు, మెడికల్ ఆఫీసర్, బి. ప్రదీప్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ ఆదిలక్ష్మి, శిరీషా, ఎ.ఇ. హౌసింగ్ వినోద్, ఏపీవో ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్, జి. సత్యాంనాయుడు, ఏపీఎం రాము, మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది,జి. గోపాలరావు పాల్గొన్నారు.

జిసిసి డిపోల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీకి చర్యలు : జీసీసీ బీఎం విజయ కుమార్



విశాలాంధ్ర-కొయ్యూరు : రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారానే జూన్ నెల నుంచి నిత్యావసర సరుకుల పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో గిరిజన సహకార సంస్థ ద్వారా మండల పరిధిలో అన్నీ డిపోలకు, డీలర్ల షాప్ లలో ప్రజలకు అందుబాటులో అన్నీ సరుకులు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కొయ్యూరు జిపిసి ఎం లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ సరమండ విజయకుమార్ తెలిపారు. స్థానిక బ్రాంచి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిసిసి డివిజనల్ మరియూ జిఎం, ఎండి ఆదేశాలపై పాత పద్ధతిలోనే డిపోల ద్వారానే తిరిగి నిత్యావసర సరుకులు పంపిణీ జరిపేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్టు మేనేజర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 16,627 కార్డులు ఉండగా వీటికి పిడిఎస్ కోటగా 191.596 క్వింటాళ్ళ, ఏ ఏ వై పథకం తో 774.86 క్వింటాళ్ళు, ఐసిడిఎస్ ప్రాజెక్టు నుంచి అంగన్వాడీ కేంద్రాలకు 80.40 క్వింటాళ్ల బియ్యం ను జిసిసి సంస్థ ద్వారా సరఫరా చేయనున్నట్టు ఆయన తెలిపారు. మొత్తం 57 జిసిసి డిపోలకు తమ సంస్థ రేషన్ తోపాటుగాపప్పులు , పంచదార,ఇతర నిత్యావసర సరుకులను జూన్ నుంచి పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు మేనేజర్ తెలిపారు. ప్రతి నెల రెగ్యులర్ విధానంలో భాగంగానే ఈ నెల ముందస్తుగా స్టాక్ నిల్వ చేసే విధనాన్ని శుక్రవారం నాటికి దాదాపు 70శాతం సరఫరా పూర్తి చేశామన్నారు.

చింతపల్లి గూడెం కొత్తవీధి మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల

పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చినబాబు

విశాలాంధ్ర-చింతపల్లి: చింతపల్లి ఏజెన్సీ లో శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు, పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్ చినబాబు పాత్రుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విద్యుత్తు లైన్ లు మరమ్మత్తుల నిమిత్తము ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాలలో ఈ నెల 31 వ తేదీ (శని వారం) న విద్యుత్ సరఫరాను నిలిపి వేయ నున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యం లో రెండు మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలు, విద్యుత్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఆ ప్రకటనలో ఆయన కోరారు.

బీజేపి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి మతసామరస్యం, దేశ సమైక్యత కాపాడాలి



విశాలాంధ్ర-బలిజిపేట: ఉగ్రవాద వ్యతిరేక పోరాటం పేరుతో అమెరికాకు లొంగిపోయిన మోడీ, మోడీకి లొంగిపోయిన తెలుగుదేశం, జనసేన ఉగ్రవాదానికి ద్రోహం చేసే మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణకై బలిజిపేటలో మే 30 నా సమైక్యతా యాత్ర ర్యాలీ, బజారు లో సీపీఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బలిజిపేట ప్రజా సంఘాల కార్యాలం నుండి పుర వీధుల్లో నినాదాలతో ర్యాలీ జరిగింది. బజారు సెంటర్లో ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు రెడ్డి వేణు, మండల నాయకులు యమ్మల మన్మధరావు, గేదేల. సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో జమ్మూకాశ్మీర్లో పహల్గాం లో 26మంది పర్యాటకులను పాకిస్థాన్ టెర్రరిస్టులు అతి కిరాతకంగా బలిగొన్నారు. ఉగ్రవాద దాడిని ఖండించడంలో దేశ ప్రజలు ప్రదర్శించిన ఐక్యత సమైక్యత మత సామరస్య స్ఫూర్తి దేశప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిచేలా చేసిందని సిపిఎం ప్రజలను అభినందించిందని నాయకులు తెలిపారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూరం భారత ప్రభుత్వం,భారత సైన్యం అమలు చేసింది. ఈ సందర్భంలోనే బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు ఉగ్రవాదాన్ని మతంతో ముడేసి హిందూ ముస్లిం క్రిస్టియన్ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుయని బిజెపి శక్తులు పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండి మతసామరస్యం, దేశ సమైక్యత కాపాడాలని నాయకులు కోరారు. రక్షణ శాఖ కార్యదర్శి విక్రమ్ మేస్త్రి ప్రభుత్వ ప్రకటన చదివిన పాపానికి వారి కుమార్తెను, సైన్యాధికారి కురేసిను ఉగ్రవాదులు సోదరి అని మహారాష్ట్ర బిజెపి మంత్రి ప్రకటించి వారిని వదలకుండా అసభ్యకరంగా మాట్లాడుతున్నారు ఇంత జరుగుతున్న మోడీ నోరెత్తి ఖండించలేదు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం లౌకిక పార్టీ దేశ సమైక్యతను రాష్ట్రాల హక్కులను కాపాడడంలో ఎప్పుడు ముందుండేది నేడు అది నిర్వహిస్తున్న పాత్ర భిన్నంగా ఉంది. నిన్న మహానాడులో మోడీని పొగడ్డం మతోన్మాదాన్ని బలపరచడం తప్ప లౌకికవాదం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు లౌకికవాదాన్ని మతసామరస్యాన్ని మంటగలుగుతుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బొద్దాన బాను మూర్తి, దన్నాన త్రినాథ, గంట్యాడ బలరాము, వెన్నెల వేణుగోపాలు, వెంకటస్వామి,లక్ష్మి, పాల్గొన్నారు.

మహానాడు కాదు వెన్నుపోటు నాడు

- కడప జిల్లాను టీడీపీ అడ్డాగా ప్రకటించుకోవడం చూస్తుంటే నిత్యానంద స్వామి కైలాస్ అనే దేశాన్ని
- తనకు తాను ప్రకటించుకున్నట్టుందని ఎద్దేవా
-వైస్సార్సీపీ అల్లూరి సీతారామరాజు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: కడపలో మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో స్తానాన్ని సుస్థిరం చేసుకోవాలనే తాపత్రయం పడటం ఒక ఆనవాయితీగా ఆ పార్టీ సిద్దాంతం అని అనుకున్నాము కానీ దానికి విరుద్ధంగా ప్రవర్తించిందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ అన్నారు. విచిత్రంగా కడప మహానాడు వేదికగా మీ పార్టీ సిద్ధాంతం గురించి , మీరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు గురించి గాని, మీ పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రస్తావించాల్సిన సభలో ప్రతిపక్ష నాయకుడిని నోటికి వచ్చినట్టు , కడప గడ్డ ను అవమానిస్తూ , వైయస్సార్ సిపి నాయకులను వారి ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ మాట్లాడడం చూస్తుంటే తెలుగుదేశం ప్రభుత్వం వైఫల్యాలును కప్పిపుచ్చుకునేందుకు విమర్శలు చేసున్నారనేది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టులను ఎప్పటి లోగా పూర్తిచేస్తారో, లికడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం గురించి గాని, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి విషయం గానీ, జగన్ ప్రతిష్టాత్మకంగా టూరిజం అభివృద్ధి లో భాగంగా చేపట్టిన గండికోట లో ఒబెరాయ్ హెూటల్ నిర్మాణంతో పాటులి లిగండికోట చారిత్రక నిర్మాణలను అభివృధ్ధి విషయాన్ని గానీ ప్రస్తావిస్తే బాగుండేది అన్నారు. కడప అడ్డా తెలుగుదేశం అడ్డా అని ప్రకటించుకోవడం చూస్తుంటే లినిత్యానంద స్వామి కైలాస్ అనే దేశాన్ని తనకు తాను ప్రకటించు కున్నట్టుందనిలి ఇలాంటి ప్రకటనలు మీ కూ సంస్కారానికి నిదర్శనం అని ,ఒకసారి నీ మోసపూరిత విధానాలు నమ్మి ఓటు వేసిన పాపానికి ఇప్పుడు ఎందుకు ఓటు వేశామా అని కడప ప్రజానీకం చెవులు కొరుక్కుంటున్నారనే నగ్న సత్యాన్ని తెలుసుకోవాలని టిడిపి నేతలకు హితువు పలికారు.